గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్

సేవాలాల్ జయంతి పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే బాలూనాయక్

● ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్

చందంపేట(దేవరకొండ), ఫిబ్రవరి 9 : గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లో అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా సేవాలాల్ మహారాజ్ జయంతి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించిందని తెలిపారు. త్వరలోనే అసెంబ్లీ వద్ద సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రాంచందర్‌నాయక్, మురళీనాయక్, రాందాసునాయక్, అనిరుద్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, వెంకన్న, కొర్ర రాంసింగ్‌నాయక్, కొర్ర శరత్‌నాయక్, కిన్నెర హరికృష్ణ పాల్గొన్నారు.

జల్సాలకు అలవాటు పడి చోరీలు

● మిర్యాలగూడ దొంగతనం కేసులను ఛేదించిన పోలీసులు

మిర్యాలగూడ : వివరాలు వెల్లడిస్తున్న సీఐ నర్సింహారావు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 9: జల్సాల కోసం దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు యువకులను మిర్యాలగూడ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. పట్టణంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ నర్సింహారావు నిందితుల వివరాలు వెల్లడించారు. కనగల్ మండలం యడవెల్లి గ్రామానికి చెందిన రుద్రాక్ష శ్రీను కారు డ్రైవర్‌గా పనిచేసేవాడు. ఆంధ్రప్రదేశ్‌లోని పొద్దుటూరు మండలం కొర్రపాడుకు చెందిన అలమూరి సంజీవరెడ్డి ఎయిర్‌టెల్ టెలికాలర్‌గా పనిచేస్తున్నాడు. వీరిద్దరూ జల్సాల కోసం దొంగతనాలకు అలవాటుగా చేసుకున్నారు. ఈనెల 6న మిర్యాలగూడ అశోక్‌నగర్‌లో ఓ ఇంట్లోని మొదటి అంతస్తులో ఒక పోర్షన్ తాళాలు పగులగొట్టి బీరువాలో ఉన్న నల్లపూసల హారం, రెండు చెవ్వు దిద్దులు, కొంత నగదు ఎత్తుకెళ్లారు. అదే రోజు మరో వీధిలో ఇంటి ముందు బజాజ్ ప్లాటినా బైక్ దొంగతనం చేశారు. ఆ బైక్‌కు జీపీఎస్ లోకేషన్ ఉండడం వల్ల నిందితులను శుక్రవారం హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో పట్టుకున్నట్లు తెలిపారు. గతంలో రుద్రాక్ష శ్రీనుపైన వివిధ పోలీస్‌స్టేషన్లలో 40 కేసులు ఉన్నాయని, కొన్ని కేసుల్లో శిక్ష కూడా అనుభవించాడని తెలిపారు. శ్రీను చర్లపల్లి జైలు నుంచి ఈనెల 1న విడుదలై వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కేసును ఛేదించిన ఎస్ఐలు కృష్ణయ్య, రాంబాబు, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, సిబ్బందిని సీఐ అభినందించారు.

రద్దీ ప్రదేశాలే లక్ష్యంగా..

● సెల్‌ఫోన్ల దొంగతనానికిత పాల్పడుతున్న ముఠా అరెస్ట్

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 9 : రద్దీ ప్రదేశాలను లక్ష్యంగా చేసుకొని సెల్‌ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్న 10 మంది దొంగలను పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ ధనుంజయ్య, ఎస్ఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్ర ప్రదేశ్‌లోని నంద్యాల జిల్లా డోన్ మండలానికి చెందిన కావేడి వెంకన్న, ఎరుకల సురేందర్, పసుపులేటి హరికృష్ణ, బోయ కార్తీక్, చెక్కలి మనోహర్, ఎరుకల విజయ్, కొమ్ము ప్రశాంత్, ఎరుకల ఈశ్వర్, పనస బాలరాజ్, ఎరుకల మహేశ్ 10 మంది యువకులు హైదరాబాద్‌లోని ఆదిభట్ల, బొంగళూరు గేటు వద్ద రెండు గదులు కిరాయికి తీసుకొని నివాసం ఉంటున్నారు. వీరు ముఠాగా ఏర్పడి అక్కడిని నుంచి రద్దీగా ఉండే వస్తూ బస్టాండ్‌ల్లో ప్రయాణికుల నుంచి సెల్‌ఫోన్లు దొంగతనాలకు పాల్పడుతారు. ఈ క్రమంలో ఈ నెల 2న నేనావత్ సరస్వతి కొండమల్లేపల్లి బస్టాండ్‌లో ట్యాబ్ పోయినట్లు ఫిర్యాదు చేసింది. దాంతో పాటు ఈ నెల 6న మణికొండ కృష్ణ హైదరాబాద్ నుంచి నాగార్జున సాగర్‌కు వెళ్తున్న క్రమంలో కొండమల్లేపల్లి బస్టాండ్‌లో నీళ్ల బాటిల్ కొనుక్కొని బస్సు ఎక్కుతున్న క్రమంలో మణికొండ కృష్ణ జేబు నుంచి సెల్‌ఫోన్ దొంగిలించడంలో పట్టుకుని పోలీసులకు అప్పగించారు. దాంతో పోలీసులు విచారణలో 10 మంది దొంగలతో పాటు 4 మైనార్లను పట్టుకున్నారు. వీరి నుంచి బొలెనా కారుతో పాటు 10 సెల్‌ఫోన్లు, ట్యాబ్‌ను స్వాధీనం చేసుకున్నారు. 10 మందిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు చెప్పారు. కేసును ఛేదించిన కొండమల్లేపల్లి ఎస్ఐ వీరబాబుకు, సిబ్బంది హేమానాయక్, రైటర్ బి. వెంకటేశ్, జి. భాస్కర్, గురువారెడ్డి, లక్ష్మణ్‌ను అభినందించారు.

ప్రకటన

నా క్లయింట్ అయిన దుబ్బా శాంసన్, తండ్రి: ఎశయ్య, వయస్సు: 67 సం॥, వృత్తి: రిటైర్డ్ ఎంప్లాయి, నివాసం: ఇం.నెం. 5-10-128, మన్యంచెల్మ, డిస్ట్రిక్ట్ జైలు దగ్గర, నల్లగొండ టౌన్ & జిల్లా వారి తరపున GPA [12860/2022 & 12859/2022] holder on behalf of దుబ్బా పరీత్ సన్, తండ్రి: శాంసన్ & దుబ్బా సుప్రీత్ సన్, తండ్రి: శాంసన్, నివాసం: ఇం.నెం. 5-10-128, మన్యంచెల్మ, సియర్ డిస్ట్రిక్ట్ జైలు, నల్లగొండ టౌన్ & జిల్లా గారు ఇచ్చు ప్రకటన ఏమనగా, మా యొక్క కుమారులకు గిఫ్ట్ ద్వారా Doc.No. 24965/2021 & 24964/2021 ద్వారా కొనుగోలు చేసినటువంటి ప్లాట్ దాని యొక్క లింకు దస్తావేజు నెం. **3253/1993,** Dated 30-08-1993, SRO-Nalgonda ద్వారా సంక్రమించినది. ఇట్టి లింకు దస్తావేజు మన్యంచెల్మ నుండి బస్టాండ్‌కు వెళుతుండగా మార్గమధ్యలో పోయినవి. ఇట్టి విషయమై నల్గొండ I-టౌన్ పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు నమోదు చేసినారు. సదరు ఆస్తి యొక్క వివరాలు **Schedule-I:** ఓపెన్ పార్ట్ ఆఫ్ ప్లాట్, సర్వే నెం. 30, విస్తీర్ణం 168.00 Sq.yards మరియు **Schedule-II:** ఓపెన్ పార్ట్ ఆఫ్ ప్లాట్, సర్వే నెం. 30, విస్తీర్ణం 165.44 Sq.yards సదరు ఆస్తి రెండు ప్లాట్లు యొక్క హద్దులు: ఉత్తరం: ప్లాట్ ఆఫ్ బిక్షమయ్య, దక్షిణం: ప్లాట్ ఆఫ్ శంకర చారి, తూర్పు: 20'.00 వెడల్పుగల ఇంటర్నల్ రోడ్, పడమర: 30'.00 వెడల్పుగల ప్రపోజ్డ్ రోడ్. ఎవరికైనా పై దస్తావేజులు దొరికినచో నా క్లయింట్‌కు తిరిగి ఇవ్వగలరు. ఇట్టి విషయంపై ఎవరికైననూ ఎటువంటి అభ్యంతరాలు ఉన్నచో, తగిన ఆధారాలతో (7) వారం రోజులలో ఈ క్రింద తెలిపిన అడ్రస్‌లో సంప్రదించగలరు.

సం/- **నాంపల్లి చంద్రశేఖర్,** న్యాయవాది & నోటరీ
ఇంటి నెం. 6-2-439/1, శ్రీనగర్ కాలనీ,
నల్లగొండ-508 001, తెలంగాణ, **సెల్: 9440422393.**
నల్గొండ, తేది: 09-02-2024

'మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి'

తిరుమలగిరి(సాగర్), ఫిబ్రవరి 9: మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను చెల్లించి వారి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీపీఎం సీనియర్ నాయకులు వేములకొండ పుల్లయ్య, సీఐటీయూ మండల కార్యదర్శి షేక్ చాంద్‌పాషా కోరారు. మండలంలోని రాజవరం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఐదు నెలలుగా బిల్లులు, వేతనాలు చెల్లించకపోవడంతో మధ్యాహ్న భోజన కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో బుర్రి సైదులు, పెంటపోయిన వెంకటేశ్వర్లు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
I, Devaramu Sreedevi, W/o. Ragireddy Nagarjuna Reddy (Old Name), H.No. 28-1280, Housing Board Colony, Miryalguda, Nalgonda (Dist). I have changed my name to **Ragireddy Sreedevi, W/o. Ragireddy Nagarjuna Reddy (New Name)**

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PLOT FOR SALE
★సూర్యపేట హైటెక్ బస్టాండు దగ్గరలో మానస నగర్ పరిధిలో 233.00 Sq.yds గల ప్లాటు అమ్మబడును. నో బ్రోకర్స్, వెంటనే సంప్రదించండి: **7386961090**
NTW-323257

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యాడ్స్ బిజినెస్ ఆఫీస్, నల్గొండ.
నల్గొండ : 9182777626 | సూర్యాపేట : 9182777635 | దేవరకొండ : 9182777635
హుజూర్‌నగర్ : 9182777059 | మిర్యాలగూడ : 9182777030 | భువనగిరి : 9182777034
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | యాదగిరిగుట్ట : 9182777630

అర్హులందరికీ మహాలక్ష్మి

● చండూరు ఆర్డీఓ దామోదర్‌రావు

మునుగోడు : కొరటికల్‌లో వివరాల నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న చండూరు ఆర్డీఓ దామోదర్‌రావు

మునుగోడు, ఫిబ్రవరి 9 : అర్హులందరికీ మహాలక్ష్మి పథకం వర్తించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చండూరు ఆర్డీఓ కె.దామోదర్ రావు తెలిపారు. ప్రజాపాలనలో భాగంగా మహాలక్ష్మి పథకానికి ప్రజలు అందజేసిన దరఖాస్తుల్లో తప్పిదాలను సవరించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే బృందాలను నియమించినట్లు తెలిపారు. మునుగోడు మండలం కొరటికల్, గూడపూర్ గ్రామాల్లో సర్వే బృందాలు దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియ ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ప్రధానంగా దరఖాస్తుల్లో గ్యాస్ ఏజెన్సీ పేరు, రేషన్ కార్డు నంబర్ వంటి వివరాలను సరిగా పొందుపర్చలేదని తెలిపారు. అర్హులైన ఏ ఒక్కరూ నష్టపోకూడదనే రాష్ట్ర ప్రభుత్వం తప్పిదాలను సరిచేయడానికి యాప్‌ను రూపొందించిదని ఈ యాప్ సాయంతో వివరాలు సరిచేస్తున్నట్లు తెలిపారు.ఆయన వెంట తాసీల్దార్ నరేందర్, కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాడ్గులపల్లి : ఇందుగుల గ్రామంలో ఆర్డీఓ చెన్నయ్య మహాలక్ష్మి దరఖాస్తులను తనిఖీ చేసి మాట్లాడారు. పేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని ఆశ, అంగన్‌వాడీ, పంచాయతీ సిబ్బందికి సూచించారు. తప్పులు ఉంటే సరిచేసుకోవాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఆయన వెంట తాసీల్దార్ జమీరొద్దిన్, సిబ్బంది ఉన్నారు.

ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా విధులు నిర్వహించాలి : పీడీ రవికుమార్

త్రిపురారం ప్రజలకు అసౌకర్యం లేకుండా విధులు నిర్వర్తించాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రత్యేకాధికారి, పీడీ రవికుమార్ సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తులో భాగంగా యాప్ ఏవిధంగా డౌన్‌లోడ్ చేసుకోవాలి, గృహజ్యోతి, రూ.2500 పథకం ఎలా అప్‌లోడ్ చేయాలనే అంశాలపై పంచాయతీ కార్యదర్శులకు వివరించారు.

త్వరగా పని పూర్తిచేయాలి : ఆర్డీఓ

ప్రజాపాలనకు సంబంధించిన డేటా త్వరగా ఎంట్రీ చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఆర్డీఓ చెన్నయ్య సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అలివేలు మంగమ్మ, తాసీల్దార్ గాజుల ప్రమీల, డీటీ గాదె సైదులు, ఎంపీఓ భిక్షంరాజు, ఆర్ఐ గుండెబోయిన సైదులు ఉన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడు చిన వెంకట్‌రెడ్డి మృతి

కేతేపల్లి, ఫిబ్రవరి 9 : ఉమ్మడి కేతేపల్లి మాజీ సర్పంచ్, స్వాతంత్ర్య సమరయోధుడు, శతాధిక వృద్ధుడు కొత్తపేట గ్రామానికి చెందిన బుర్రి చినవెంకట్‌రెడ్డి(102)అనారోగ్యంతో గురువారం రాత్రి మరణించారు. స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో బ్రిటీష్ ప్రభుత్వానికి, నిజాం పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన వెంకట్‌రెడ్డి పలుమార్లు జైలుకు వెళ్లి శిక్షను అనుభవించాడు.అనంతరం 1971 నుంచి 1983 వరకు ఉమ్మడి కేతేపల్లి(కొత్తపేట, చీకటిగూడెం గ్రామాలు కలిసి ఉన్నప్పుడు) సర్పంచ్‌గా ప్రజలకు సేవలందించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మరణించాడు.

అటవీ అభివృద్ధికి చర్యలు : ఎఫ్ఆర్ఓ సాయిప్రకాశ్

చందంపేట, ఫిబ్రవరి 9 : మండల పరిధిలోని నల్లమల అటవీ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎఫ్ఆర్ఓ సాయి ప్రకాశ్ తెలిపారు. మండలంలోని చందంపేట, నేరేడుగొమ్ము మండలాల్లోని అటవీ ప్రాంతాల్లో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగామాట్లాడుతూ నల్లమల అటవీ ప్రాంతంలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ప్రభుత్వ సహకారంతో అటవీ సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అటవీ ప్రాంత సమీపంలో ఉన్న రైతుల పొలాల్లో రైతులు అక్రమంగా విద్యుత్ తీగలను ఏర్పాటు చేసి వన్య ప్రాణులను వేటాడితే చట్ట రీత్యా చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

కోదండరామాలయంలో నేడు ధ్వజస్తంభ ప్రతిష్ఠ

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 9 : మండలంలోని తుంగపహాడ్ కోదండ రామచంద్రస్వామి ఆలయంలో శనివారం ఉదయం 8.43 గంటలకు ధ్వజస్తంభ ప్రతిష్ఠ చేపడుతున్నట్లు ఆలయ కమిటీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు, బంధుమిత్రులు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

ఆంజనేయస్వామికి జలాభిషేకం

రామగిరి, ఫిబ్రవరి 9: నల్లగొండ హనుమాన్ నగర్‌లో అభయంజనేయ స్వామి ఆలయంలో ప్రతిష్ఠించే 18 అడుగుల అభయాంజనేయస్వామి విగ్రహానికి శుక్రవారం జలాధివాసం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళాలు, భక్తులు తరలివచ్చి జలాధివాసం నిర్వహించారు. అఖండ దీపారాధన, వేదస్వస్తి, మూలమంత్ర అనుష్ఠానం, రుద్రం, సుందరాకాండ పారాయణం చేశారు. సాయంత్రం కోలాల ప్రదర్శన, ఆధ్యాత్మిక ప్రవచనలు జరిగాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పీఆర్టీయూ లక్ష్యం'

రామగిరి, ఫిబ్రవరి 9: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పీఆర్టీయూ పనిచేస్తున్నదని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డీవీఎస్ ఫణికుమార్, కాళం నారాయణరెడ్డి అన్నారు. పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నల్లగొండలోని ఆ సంఘం జిల్లా కార్యాలయంలో సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్, ఆ సంఘం, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు తరాల పరమేష్‌యాదవ్, అనుబంధ సంఘాల నాయకులు తరాల జగదీశ్, రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షుడు ఫణికుమార్

మెనూ ప్రకారం భోజనం అందించాలి: డీఈఓ భిక్షపతి

నార్కట్‌పల్లి : జడ్పీ ఉన్నత పాఠశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈఓ

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 9: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు అందించాలని డీఈఓ భిక్షపతి సూచించారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. భోజనం తీరును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాలలో జరుగుతున్న ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశాలను పరిశీలించారు. ఉపాధ్యాయ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని విధిగా నిర్వహించాలని అదేశించారు. ఈ విద్యా సంవత్సరం చివరి వరకు ప్రతీ విద్యార్థి పూర్తి సామర్థ్యాలు సాధించాలని, హాజరు శాతాన్ని పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు

ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

శాలిగౌరారం, ఫిబ్రవరి 9 : జాతీయ సైన్స్ సంబురాల్లో భాగంగా శాలిగౌరారం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇటీవల నిర్వహించిన మండల స్థాయి పోటీల్లో పలు పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. నంద్(డ్రాయింగ్)పెర్కకొండారం హైస్కూల్, ఎన్ ప్రవళిక(కవిత్వం)పెర్కకొండారం, జి ప్రత్యూష (పాటలు)గీతాంజలి ఇంగ్లిష్ మీడియం శాలిగౌరారం, తేజస్విని(ఉపన్యాసం)కేజీబీవీ శాలిగౌరారం నుంచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. కార్యక్రమంలో ఎంఈఓ నాగయ్య, మండల నోడల్ అధికారి సైదులు విజేతలకు బహుమతులను అందజేశారు.

వజీరాబాద్ మేజర్‌కు గండ్లు

దుబ్బతండా వద్ద మేజర్‌కు పెట్టిన గండి

దామరచర్ల, ఫిబ్రవరి 9 : సాగర్ ఎడమకాల్వ పరిధిలోని దామరచర్ల మండలం వజీరాబాద్ మేజర్‌కు అక్రమ గండ్లు ఏర్పాటు చేసుకుంటున్నారు. గ్రామాల్లో నెలకొన్న తీవ్ర నీటి ఎద్దడి కారణంగా ఇటీవల సాగర్ నుంచి మేజర్‌కు నీటిని విడుదల చేయడంతో పరీవాహక గ్రామాల్లో చెరువులు నింపుకునేందుకు రైతులు, గ్రామస్తులు తంటాలు పడ్డారు. ఈ క్రమంలోనే కాల్వ నుంచి సులువుగా నీటిని తరలించుకునేందుకు బాలాజీనగర్ సమీపంలోని దుబ్బతండా వద్ద ఏకంగా మేజర్ కట్టను జేసీబీతో గండిపెట్టారు. ఎట్టకేలకు ఎడమకాల్వకు నీరు నిలుపుదల చేయడంతో ఎవ్వరికీ నీరు చేరకుండా పోయింది. కాల్వకు నీరు చాలినంత వదలక పోవడంతో చివరి గ్రామాలైన బొత్తలపాలెం, వాచ్యాతండా, దామరచర్ల చెరువులకు చుక్క నీరు చేరలేదు. దీనితో గ్రామస్తులు తీవ్ర అందోళన చెందుతున్నారు. ఇప్పటికే బోర్లు ఎండిపోయి నీటి సమస్య తీవ్రంగా ఉండడంతో చెరువులు నిండకపోతే మేజర్ చివరి గ్రామాల్లో పరిస్థితి దారుణంగా ఉండే ప్రమాదం ఉంది. అధికార్లు, ప్రజాప్రతినిధులు స్పందించి కాల్వకు మరోమారు నీరు వదిలి చెరువులు నింపాలనీ గ్రామస్తులు కోరుతున్నారు. కాల్వపై గ్రామాలు తీసిన గండ్లను పూడ్చాలని లేకుంటే కింది గ్రామాలకు నీరు చేరే అవకాశం ఉండదని కోరుతున్నారు.

కష్టపడి చదివితేనే భవిష్యత్ : ఎస్ఐ సతీశ్ వర్మ

బహుమతులు అందజేస్తున్న రూరల్ ఎస్ఐ సతీశ్ వర్మ

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 9 : కష్ట పడి చదివిన విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందని రూరల్ ఎస్ఐ సతీశ్ వర్మ అన్నారు. మండలంలోని తుంగపహాడ్ ప్రభుత్వ మోడల్ స్కూల్లో శుక్రవారం నిర్వహించిన వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. క్రమశిక్షణ, సమయ పాలన కలిగిన వారికి భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు. అనంతరం శ్రీనివాస్‌నగర్ మాజీ సర్పంచ్ బోగవల్లి వెంకటరమణ చౌదరి గతేడాది ఇంటర్ ఎంపీసీ గ్రూప్‌లో 951 మార్కులు సాధించిన కళాశాల టాపర్‌గా నిలిచిన విద్యార్థి గుణశేఖర్‌కు రూ.10 వేలు ప్రోత్సహక నగదు అందజేశారు. ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ.10 వేలు బహుమతిగా ఇస్తానని ప్రకటించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుజాత, ఎంపీటీసీ సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో అన్నప్రసాద వితరణ

మిర్యాలగూడటౌన్, ఫిబ్రవరి 9: అమావాస్య సందర్భంగా వాసవి, కుసుమాంబ క్లబ్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ పీఆర్వో రాయపూడి భవాని, రీజినల్ ఆర్సీ వీరవెల్లి పద్మావతి, జడ్సి కొప్పు రావూరి రమాదేవి,డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ తిరునగరు పద్మావతిలు పాల్గొని ప్రయాణికులకు, అభాగ్యులకు అన్నదానం చేశారు. అన్నప్రసాద దాతలుగా భాగ్యలక్ష్మి నాగేశ్వర్ రావు, పద్మావతీశ్రీనివాస్, చిల్లంచర్ల ఆనురాధ రామారావు దంపతులు వ్యవహరించగా వారికి క్లబ్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు అనిత, బోనగిరి లావణ్య,కొండూరు ఇందిర, తల్లం పుష్పావతి, పైడిమర్రి ఉషాబాల, వీరవెల్లి శ్రీదేవి,జైనీ సుస్మిత పాల్గొన్నారు.

నకిరేకల్‌లో..

నకిరేకల్ : వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పద్మాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో వాసవీ వనిత క్లబ్ నకిరేకల్ సహకారంతో నకిరేకల్‌లో శుక్రవారం అమావాస్య అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో దాతలు బ్రహ్మదేవర పద్మాకృష్ణమూర్తి, పబ్బతి వెంకన్న, వీర్లపాటి సంధ్య, క్లబ్ అధ్యక్షురాలు వాడకట్టు రాధిక, కోశాధికారి శ్రీలత, ఉప్పల వెంకటరమణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సభను విజయవంతం చేయాలి

శాలిగౌరారంలో బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

శాలిగౌరారం, ఫిబ్రవరి 9 : నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈనెల 13న నిర్వహించ తలపెట్టిన బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆపార్టీ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం చలో నల్లగొండ పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి చాడ హతీశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తాళ్లూరి మురళి, గుండా శ్రీనివాస్, కట్టా వెంకట్ రెడ్డి, మామిడి సర్వయ్య, గుజిలాల్ శేఖర్ బాబు, గంట శంకర్, జెర్రిపోతుల చంద్రమౌళిగౌడ్, దుబ్బ వెంకన్న, నథానియల్, వీరబాబు, రమేశ్, సత్తయ్య పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగు విస్తృతంగా చేపట్టాలి

● నకిరేకల్ ఏడీఏ శ్రీధర్‌రెడ్డి

నకిరేకల్ : ఆయిల్ పామ్, మిరప పంటల సస్యరక్షణపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ శ్రీధర్‌రెడ్డి

నకిరేకల్, ఫిబ్రవరి 9 : రైతులు ఆయిల్‌పామ్ సాగు విస్తృతంగా చేపట్టాలని నకిరేకల్ ఏడీఏ శ్రీధర్‌రెడ్డి సూచించారు. మండలంలోని చందుపట్ల రైతువేదికలో శుక్రవారం ఆయిల్‌పామ్, మిరప పంటల సస్యరక్షణ చర్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వరిలో పాటించాల్సిన మెళకువలను వివరించారు. ఉద్యానవన అధికారి రావుల విద్యాసాగర్ మాట్లాడుతూ మిరపతోటలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు, ఎండకాలంలో వేయాల్సిన కూరగాయల పంటలపై అవగాహన కల్పించారు. ఆయిల్‌పామ్ సాగుకి ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీలు ఇస్తుందని, ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, బీసీలకు 90 శాతం, ఓసీలకు 80 శాతం రాయితీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ సాగుకు ప్రతి యేటా ఎకరానికి 4,200 రూపాయలు రాయితీ అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఓ జానీమియా, ఏఈఓ వల్లపు నాగరాజ